చ. అనవిని నేను బల్కితిని, యంగన నీదగు భాగ్య మేమి చె
ప్పను! గనుఁగొంటివే కనులపండువుగా హిమవద్ధరాధరం
బునఁ గలవింతలన్నియుఁ బ్రమోదము పుట్టెడి నీవుదెల్పఁగా
విని, యిఁకఁజూచినం గలుగు వేడ్కలకుంబొలిమేరలున్నవే?

ఉ. ఏనును నీప్రకారముగ నెక్కడికైనను నేఁగురూపముం
బూన వలంతినైన హిమభూధరశృంగము లెక్కియాడ మో
దానఁ జిపుకుక్కమం చెగిరి దాఁటనె యంతటి నోము నోయలే
దో నరులక్కటా! గఱులతో నొకపుల్గుగ నైనఁబుట్టనే? 79

చ. అనవిని యంబుదాంగనయు నౌనవు, నాగిరి యంద మాఁడకీ
వును జని చూడకున్న సనుబోఁటివచించినయంతమాత్రఁ దీ
ఱునె తమి, పుట్టతేనియలు ద్రోలినవాఁడు రుచిన్వచింపఁ దీ
పును నెఱుఁగందరంబె యొకబొట్టయినం జవిచూడకుండినన్?

సీ. అవుగాని యటుమీఁద, నాకొండ మంచుగ
డ్డలు వ్రీలఁ బగుళుల నొలుకుచున్న
సెలయేళ్లు వెండికమ్ముల లీలఁ జాల్కొన
నట కేఁగి చలినీళ్ల యందు దోఁగి,
బలువైన మంచుతుప్పలు గాలిఁ దూలిన
నోరగా నటునిటు నోసరిలుచుఁ
గన్నులఁగట్టియుం గట్టక మాయమా
కల యట్లు నెల్లెడఁ గలయఁదిరిగి

తే. గీ. బదరికాశ్రమ వాసులౌ పరమమునుల
యజ్ఞవాటులు నేఁటికి నలరుచుండు;
నెండ కెండి వానకునాని యిప్పటికిని
నమరు నచ్చోట యూపకాండముల గములు ; 84

క. అటనుండి విధి వశమ్మునఁ
దటరుహా వల్లీనికుంజ తతుల మనంబు
త్కట మోదంబునఁ దేల్చెడు
మటుమాయల కొలను గాంచి మంజులమనుచున్;

తే. గీ. విమలజలములఁ గ్రుంకిడ వేడ్కగలుగ
మునిగితినొ లేదొ యంతలోఁ దనువునందుఁ
బలుక శక్యంబుగాని పెంజలియు వణకు
గదిరి యటునిటుఁ గదలు లాఘవము దొలఁగ ; 86

తే. గీ. అక్కటా ! మోసమంచు శోకార్త నగుచు
దిక్కుదెస లేని దాననై సొక్కుచుండి
ప్రాణమేఁగిన మెయి కట్టెవాఱు నటుల
మంచుటాయిగ నంతలో మాఱిపోతి ! 87

ఉ. అప్పటినాయుదంత మిసుమైన నెఱుంగను ; లేచిచూచుకొ
న్నప్పుడు లేఁతనవ్వు లొలయన్ జలజాప్తుఁడు చేరవచ్చిన
న్నొప్పరికించినట్టి కొల యూరడగం బరిచర్య సల్పి నం
దప్పాతుమించమంచడుగఁదగ్గఱ నిల్చి మెయుండె దీనుఁడై;

